యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం

● కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, మే 24: యువతకు నిరంతర ఉపాధి కల్పించడమే లక్ష్యంతో పరిశ్రమల ఏర్పాటు జరుగుతుందని కలెక్టర్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లా పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించారు. టీజీ-ఐపాస్ కింద పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అనుమతులు వివిధ శాఖల వద్ద ఉన్నటువంటి దరఖాస్తులకు అనుమతులను కలెక్టర్ పరిశీలించి సకాలంలో ఆమోదించాలన్నారు. టీ-ప్రైడ్ కింద ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల కేటగిరీ అభ్యర్థులకు 48యూనిట్లకు సబ్సిడీ మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ డిజిటల్ ఎంప్లాయిమెంట్ సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కల్పనలో నిరుద్యోగులకు (డీట్ యాప్) ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యువతకు నిరంతరాయంగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమలు, వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ డీట్‌ను ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఈ వినూత్న ఏఐ ఆధారిత డిజిటల్ ప్లాట్‌ఫారం యువత నైపుణ్యాలను గుర్తించి అర్హతలకు అనుగుణంగా ప్రైవేట్ రంగ ఉద్యోగాలను సూచించడం ద్వారా ఉద్యోగస్తులు, పరిశ్రమలకు కీలక వారధిగా పనిచేస్తుందని తెలిపారు. వెబ్‌సైట్, ఆండ్రాయిడ్, ఐవోఎస్ అప్లికేషన్స్‌లు, జాబ్ అలర్ట్‌లు, హెచ్ ఆర్‌లతో చాట్‌లు, ఇంట్రాప్వ్యూలు వంటి ఫీచర్లను ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈయాప్ గురించి విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పరిశ్రమ జనరల్ మేనేజర్ సచిన్, పంచాయతీ అధికారి రామ్మోహన్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి రాఘవేంద్రసింగ్, ప్రిన్సిపాల్ మదన్ మోహన్, మెప్మా కో-ఆర్డినేటర్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

నాగర్‌కర్నూల్, మే 24: సీసీఎల్ఏ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గ్రామ పరిపాలన అధికారుల పరీక్ష ఏర్పాట్లపై హైదరాబాద్ నుంచి సీసీఎల్ఏ సెక్రటరీ నవీన్ మిట్టల్ శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ అమరేందర్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. గ్రామ పరిపాలన అధికారుల నియామకం కోసం ఈ నెల 25న జరిగే రాత పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని సీసీఎల్ఏ సెక్రటరీకి కలెక్టర్ వివరించారు. జిల్లాలో పరిపాలన అధికారుల రాత పరీక్ష కోసం చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో 118మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, వీరికి నాగర్‌కర్నూల్ పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష కొనసాగుతుందన్నారు. గంట ముందు నుంచే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతిస్తామన్నారు. అదనపు కలెక్టర్ అమరేందర్, పర్యవేక్షణ అధికారి రవికుమార్, చీఫ్ సూపరింటెండెంట్ సత్యనారాయణరెడ్డి, ఏవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కళల పట్ల అవగాహన పెంచుకోవాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

● మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్, మే 24: విద్యార్థులు చదువుతో పాటు కళల పట్ల అవగాహన పెంచుకోవాలని మంత్రి జూపల్లి కృష్ణారావు విద్యార్థులకు సూచించారు. శనివారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సాంకతిక కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. వేసవిలో విద్యార్థులు తమ సమయాన్ని వృథా చేసుకోకుండా ఉండేందుకు హైదరాబాద్ నుంచి వివిధ సాంస్కృతిక రంగాల్లో నిపుణులుగా ఉన్న వారిని కొల్లాపుల్‌కు తీసుకొచ్చి సాంస్కృతిక రంగాల్లో శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో నుంచి రాష్ట్ర జాతీయ స్థాయిలో మంచి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం బోనాల కోలాటం, కర్ణాటక సంగీతం, పెయింటింగ్, ఫోక్ డాన్స్‌లల్లో శిక్షణ తీసుకుంటున్న కేంద్రాలను సందర్శించారు. మంత్రితోపాటు రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ ఉన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలి

● డీఈవో రమేశ్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో

బిజినేపల్లి, మే 24: ఉపాధ్యాయులు విద్యార్థుల సామర్థ్యాలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని డీఈవో రమేశ్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఐదు రోజులుగా కొనసాగుతున్న శిక్షణ ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. శిక్షణ ద్వారా జూన్ 12నుంచి పాఠశాలల్లోని విద్యార్థుల్లో మౌలిక భాషా గణిత సామర్థ్యాలు సాధించాలన్నారు. అనంతరం డీఈవోసు ఉపాధ్యాయులు సన్మానించారు.ఇన్‌చార్జి ఎంఈవో రఘునందన్‌శర్మ, సురేందర్, శివకుమార్, ప్రభాకర్ ఉన్నారు.

నూతన విధానాలను అలవర్చుకోవాలి

తిమ్మాజిపేట, మే 24: ఉపాధ్యాయులు బోధనలో నూతన విధానాలను అలవర్చుకుని విద్యార్థులకు అందించాలని డీఈవో రమేశ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఐదురోజులుగా కొనసాగుతన్న ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు.. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించి, విద్యార్థుల సంఖ్య పెంచాలన్నారు. ఎంఈవో సత్యనారాయణశెట్టి, ఆర్పీలు జైపాల్ రెడ్డి, సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

రైతుల పోడుభూమి సమస్యల పరిష్కారానికి కృషి

● అచ్చంపేట ఆర్డీవో మాధవి

రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో మాధవి

అచ్చంపేట రూరల్, మే 24: నల్లమల లోతట్టు ఏజెన్సీ ప్రాంతాల్లో అక్కారం, బక్కలింగయ్యపల్లి గ్రామాల రైతుల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పోడుభూముల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్డీవో కె.మాధవి అన్నారు. శనివారం గ్రామాలను సందర్శించి రైతులతో బక్కలింగయ్యపల్లి గ్రామ పంచాయతీలో సమావేశం నిర్వహించి రైతుల సమస్యలను తెలుసుకొని సర్వే నెంబర్ 115లో మోఖాలో ఉండి భూములను సాగు చేసుకుంటున్నటువంటి రైతులందరికీ ప్రభుత్వపరంగా భూమి యాజమాన్య హక్కులు పొందేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు 115సర్వే నెంబరులో భూములు కలిగిన రైతుల పాస్‌పుస్తకాలు, హక్కుపత్రాలు ఇతర ఆధారాలను చూసి విచారణ నిర్వహించారు. సమావేశంలో తాసీల్దార్ సైదులు,ఆర్ఐ బలరాం, జూనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, గ్రామస్థులు లాలు నాయక్, రామునాయక్, నాగునాయక్, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

పహల్గాం దాడికి పాల్పడిన టెర్రరిస్టులను శిక్షించాలి

కల్వకుర్తి రూరల్, మే 24: పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన టెర్రరిస్టులను అరెస్టు చేసి శిక్షించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని టీయూటీఎఫ్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది మృతి చెందారని, దాడికి పాల్పడిన వారిని గుర్తించకపోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు ప్రధానిని కలిసి రాష్ట్రానికి నిధులు ఇవ్వాలని కోరినా ఎలాంటి సహకారం అందించడం లేదని, నిధులు మంజూరు చేసేవిధంగా కేంద్రంపై ఒత్తిడి పెంచాలన్నారు. పర్వతాలు, శ్రీనివాసులు, ఆంజనేయులు, దేశ్యనాయక్, ఆంజనేయులు, మల్లయ్య, పరుశురాములు, శ్రీనివాసులు, తారాసింగ్, నిర్మల ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

మాతృమరణాలు తగ్గించాలి

● జిల్లా ప్రోగ్రాం అధికారి లక్ష్మణ్

కల్వకుర్తి రూరల్, మే 24: ప్రతి గర్భిణి సురక్షిత మాతృత్వం పొందేవిధంగా వైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా ప్రోగ్రాం అధికారి లక్ష్మణ్ వైద్య సిబ్బందికి సూచించారు. శనివారం పట్టణంలోని క్లస్టర్‌లో వైద్య సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో వైద్యసిబ్బంది 12వారాలకే గర్భిణుల వివరాలను నమోదుచేసి స్త్రీ వైద్యులతో పరీక్షలు చేయించాలన్నారు. హైరిస్క్ గర్భిణులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గర్భిణుల పరీక్షలకోసం ఫాలో అప్, ప్రసవ సమయంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలోని హెల్ప్ డెస్క్ వైద్య సిబ్బంది సహాయం తీసుకోవాలన్నారు. గర్భిణుల పరీక్షలకోసం 102 వాహనాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో భీమానాయక్, వైద్యులు అతా వుల్లా ఖాన్, మంజుభార్గవి, శివకుమార్, సింధు, మంగమ్మ, శ్రీనివాసులు, ఆజాద్, పర్వతాలు, యశోద, సిబ్బంది తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

FINANCE
★Project Finance... MSME, CGTSME, Seed Funding, Private Equity, Venture Capital, Laisoning Services @ KPHB. 7032631468.
NT-350515-All

WANTED
★AN Infra DVLP సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్స్ కావలెను. యాదాద్రి సమీపంలో వెంచర్లకు @ రాక్‌టౌన్ కాలనీ, అలకాపురి, L.B.Nagar, హైదరాబాద్. సంప్ర: 9989747788.
NT-325337-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఆర్థిక సాయం అందజేత

నగదును అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తిమ్మాజిపేట, మే 24: పేదింటి అమ్మాయి వివాహానికి మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండలంలోని గుమ్మకొండకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త జాంగీర్‌ఖాన్ కూతురు వివాహం సందర్భంగా ఆయన ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మర్రి రూ.15వేలు అందజేశారు. శనివారం పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఆయుబ్‌ఖాన్‌ల ద్వారా అమ్మాయికి అందజేశారు. నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నిరంజన్, హుస్సేన్‌ఖాన్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాయితీపై జీలుగా విత్తనాలు

చారకొండ, మే 24: రైతులకు పొలాలను సారవంతంగా చేసేందుకు ప్రభుత్వం 50శాతం రాయితీపై జీలుగా విత్తనాలు పంపిణీ చేస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో తనుజరాజు శనివారం పేర్కొన్నారు. మండల కేంద్రంలో తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో 9క్వింటాళ్ల జీలుగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రసాయన ఎరువులతో భూసారం కోల్పోతున్నారని, జీలుగా విత్తనాలతో భూమి సాగుచేసిన 40రోజులకు దున్ని వరిపంట సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

కల్వకుర్తి రూరల్, మే 24: ఆర్టీసీ సేవలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకుని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని టీఎస్ ఆర్టీసీ కల్వకుర్తి డీఎం సుభాషిణి అన్నారు. శనివారం కల్వకుర్తి టీఎస్ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురి నుంచి సలహాలు సూచనలు స్వీకరించారు. ప్రయాణికులు బస్టాండ్‌లోని ఎంక్వైరీ కౌంటర్‌లో బస్ రూట్‌లు, వేళలు ఇతర సమాచారాన్ని తెలియజేసేందుకు ప్రత్యేకంగా సిబ్బంది ఉంటారని, వారి సేవలను వినియోగించుకోవాలన్నారు.

గర్భిణులకు మెడికల్ కిట్ల పంపిణీ

కల్వకుర్తి, మే 24: మండలంలోని ముకురాలలో గర్భిణులకు శనివారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ కిట్లను పంపిణీ చేశారు.సూర్యలక్ష్మి కాటన్ మిల్ గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాశ్‌రావు, బీఆర్ఎస్ కల్వకుర్తి మున్సిపల్ అధ్యక్షుడు బావండ్ల మధు, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గణేశ్, రమేశ్, నరేందర్‌రెడ్డి, రేనయ్య, జంగయ్య, షఫీ పాల్గొన్నారు.

వంతెన నిర్మాణ స్థలం పరిశీలన

తాడూరు, మే 24: మండలంలోని భలాన్‌పల్లి సమీపంలో ఉన్న కేఎల్ఐ ప్రధాన కాల్వ పోవడం జరిగింది. దీంతో రైతులందరూ కలిసి ఇరిగేషన్ శాఖ అధికారులకు వినతి పత్రం అందజేయడంతో శనివారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. గ్రామంలోని రైతులు ఇరిగేషన్ శాఖ ఏఈ సయ్యద్ ఫయాజ్ జుద్దీన్ వంతెన నిర్మించే ప్రదేశాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

రుణమాఫీ చేయాలి

కొల్లాపుల్, మే 24: రైతులకు రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘువర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులందరికీ రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఎన్నికల తర్వాత రైతులను మోసం చేసిందన్నారు. పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయక పోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నట్లు పేర్కొన్నారు.

ప్రాజెక్ట్ నిర్మించి తీరతాం: ఎమ్మెల్యే వంశీ కృష్ణ

రైతు అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

బల్మూరు, మే 24: ఉమామహేశ్వర ప్రాజెక్ట్ ఆరు నూరైన – నూరు ఆరైన నిర్మించి కృష్ణమ్మ నీళ్ల తో రైతులపాదాలు కడుగుతామని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో భూసేకరణపై రైతు అవగాహన సదస్సును నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులతో మాట్లాడారు.. ప్రాజెక్ట్ నిర్మాణంతో కొన్ని గ్రామాల రైతులకు, ప్రజలకు నష్టం జరగడం ఖాయమన్నారు. ఐదు మండలాల రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం స్టేజ్-1 ద్వారా రైతుల నుంచి భూ సేకరణ కోసం అవగాహన సదస్సును ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల ముందు వాగ్దానం మేరకు అనంతవరం, బల్మూరు గ్రామాలకు చెందిన ఒక్క ఇల్లు పోకుండా గ్రామాలకు దూరంగా 350, 370 మీటర్లు దూరంగా డైజన్ మార్పు చేయించడం జరిగిందని ఆయన సూచించారు. రైతులు నష్టపోకుండా ఉండేందుకు నష్టపరిహారం ఇప్పించే విధంగా సీఎం, మంత్రుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ అరుణరెడ్డి, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, డీఈ బాలస్వామి, ఏఈ రమేశ్, తాసీల్దార్ శ్రీకాంత్, అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ రవీందర్, ఎస్సై రమాదేవి ఉన్నారు.

విద్యార్థుల నమోదును పెంచే దిశగా కృషి చేయాలి

అచ్చంపేటటౌన్, మే 24: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శనివారం పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల శిక్షణ ముగింపునకు ఆయన హాజరై మాట్లాడారు.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అందరికీ అందేవిధంగా కృషిచేయాలని ఆదేశించారు. ఎంఈవో జీవన్‌కుమార్, రాజేందర్, గౌరీశంకర్, గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

వ్యవసాయ పనిముట్లు పంపిణీ

వంగూరు, మే 24: రైతు సంక్షేమం కోసమే వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని రైతు వేదికలో 22 మందికి మంజూరైన స్ప్రింక్లర్ సెట్లను రైతులకు అందజేశారు. మార్కెట్ వైస్ చైర్మన్ పండిత్‌రావు, ఏవో ప్రియదర్శిని ఉన్నారు.

విద్యాప్రమాణాలు పెంపొందించాలి

కల్వకుర్తి రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో

కల్వకుర్తి రూరల్, మే24: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించే విధంగా కృషి చేయాలని ఎంఈవో శంకర్‌నాయక్ అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు డీఆర్ పీలు ఇస్తున్న శిక్షణ శిబిరం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులు ఏఏ సబ్జెక్టులలో వెనుకబడి ఉన్నారో గమనించి వారికి అర్థమయ్యేలా బోధించాలన్నారు. వేసవి సెలవులలో శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ఈ విద్యాసంవత్సరం విద్యార్థుల నమోదుశాతం ఇరవై పైగా ఉండాలని సూచించారు. డీఆర్‌పీలు లక్ష్మీనర్సింహ్మారావు, నెహ్రూప్రసాద్, రఘురామారావు, శోభన్‌బాబు, రాజేందర్, సుభాన్, శ్రీను, శ్రీనివాసులు,వెంకటేశ్వర్ గౌడ్‌ఉన్నారు.

లింగాలలో..

లింగాల, మే 24: విద్యార్థుల శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో బషీర్‌అహ్మద్ అన్నారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఐదు రోజులుగా ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ శిక్షణ తరగతులు నిర్వహించగా శనివారం ముగిశాయి. ఎంఈవో మాట్లాడుతూ.. నూతన విధానంలో బోధన చేసే మెలకువలపై శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, మే 24: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయులను కోరారు. శనివారం మండల కేంద్రంలో కొనసాగుతున్న ఉపాధ్యాయులు శిక్షణలో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు శిక్షణ ద్వారా వృత్తి నైపుణ్యాన్ని మెరుగు పర్చుకొని విద్యార్థుల అభ్యున్నతికి అంకిత భావంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

కోడేరు: సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై గోకారి

పెద్దకొత్తపల్లి, మే 24: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్సై సతీశ్ కుమార్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ మధ్యకాలంలో సైబర్ నేరాల కేసుల సంఖ్య పెరుగుతోందన్నారు. అనవసర లింక్‌లను ఓపెన్ చేయొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరాలు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. స్వచ్ఛంద సంస్థల సభ్యులతో పాటు పలు ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కోడేరులో..

కోడేరు, మే 24: మండలంలోని పోలీస్ స్టేషన్‌లో శనివారం సైబర్ నేరాలపై ఎస్సై గోకారి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్‌ఫోన్‌లలోని వాట్సప్ గ్రూపులలో వస్తున్న వివిధరకాల మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులతో సోషల్‌మీడియాలో స్నేహం చేయొద్దని గూగుల్ కస్టమర్ కేర్ నెంబర్ వెతకవద్దని సూచించారు. కార్యక్రంలో ఏఎస్సై అబ్దుల్ ఖయ్యూం సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాలు అదుపు

చారకొండ, మే 24: సీసీ కెమెరాలతో నేరాలు అదుపులో ఉంటాయని సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తిమ్మాయిపల్లిలో గ్రామానికి చెందిన రాజు సహకారంతో ఏర్పాటుచేసిన నాలుగు సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.. ప్రస్తుతం రోజు రోజుకు పెరిగిపోతున్న నేరాలు నియంత్రించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. గ్రామంలో మరికొన్ని సీసీ కెమెరాలను దాతల సహకారంతో ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. వెంకటగౌడ్, భీముడునాయక్, నాయకులు బాల్‌రాంగౌడ్, రవీందర్, కొండల్, తిరుమల్లేశ్, సైబర్ వారియర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

బావిలో పడి వ్యక్తి మృతి

లింగాల, మే 24: మండలంలోని కోమటికుంట గ్రామానికి చెందిన దేశమోని కాశీం(36) ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన ఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకున్నది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కాశీం సొంత పనుల నిమిత్తం తెల్కపల్లికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి చేరుకున్నట్లు తెలిపారు. తన స్నేహితుడితో కలిసి గ్రామానికి పక్కనే వ్యవసాయ పొలానికి వెళ్లి తిరిగి వస్తుండగా బావిలో కాళ్లు, చేతులు కడుక్కోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు జారీ పడినట్లు తెలిపారు. గమనించిన స్నేహితుడు గ్రామంలోకి వచ్చి గ్రామస్తులను తీసుకొని వెళ్లి బయటకు తీయగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు కాశీం హైదరాబాద్‌లో మేస్త్రి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కాగా భార్య, పిల్లలను హైదరాబాద్‌లో ఉంచి వారం రోజుల కిందట గ్రామానికి వచ్చినట్లు తెలిపారు. మృతుడికి భార్య కవిత, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నట్లు తెలిపారు. ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

ఫాంహౌస్‌లో దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు

తిమ్మాజిపేట, మే 24: ఫాంహౌస్‌లో జరిగిన చోరీ కేసును పోలీసులు నాలుగు రోజుల్లో ఛేదించి.. ముగ్గురిని అదుపులోకి తీసుకుని చోరికి గురైన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి శనివారం వెల్లడించారు. ఆయన వివరాల మేరకు.. మండలంలోని వెంకాయపల్లి సమీపంలోని ప్రమీల రాణి ఫాంహౌస్‌లో ఈ నెల 19న రాత్రి చోరీ జరిగింది. ఇందులో గెస్ట్ హౌస్‌లో తాళాలు విరగొట్టిన అగంతకులు అందులో ఉన్న మూడు ఏసీలను ఎత్తుకెళ్లారు. దీనికి సంబంధించి ఫాంహౌస్ నిర్వాహకులు శ్రీధర్‌రెడ్డి ఈ నెల 20న ఫిర్యాదు చేయడంతో కేసున మోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో క్లూస్ టీంను రప్పించి ఆధారాలను సేకరించారు. తర్వాత విచారణలో భాగంగా కొంత మంది అనుమానితులను విచారించినట్లు ఎస్సై తెలిపారు. విచారణలో భాగంగా శనివారం ఉదయం పోతిరెడ్డిపల్లికి చెందిన ముగ్గురిని విచారించగా నేరాన్ని చేసింది తామేనని ఒప్పుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఏసీలు దాచిన ప్రదేశాన్ని వారు చూపించడంతో వాటిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నేరానికి పాల్పడింది పోతిరెడ్డిపల్లికి చెందిన మంగ శ్రీకాంత్, ప్రకాశ్, అల్తాఫ్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ఉరేసుకొని యువతి మృతి

కల్వకుర్తి రూరల్, మే24: పట్టణంలోని కల్యాణ్‌నగర్‌కాలనీలో కృష్ణవేణి (24) యువతి ఇంట్లో ఉరేసుకొని మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకున్నది. ఎస్సై మాధవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కల్వకుర్తి మున్సిపాలిటీ శిలార్‌పల్లికి చెందిన కృష్ణయ్య రజిత దంపతుల కుమార్తె రజిత శుక్రవారం రాత్రి ఇంట్లో కుటుంబసభ్యులతో కలిసి భోజనం చేసిందని శనివారం తెల్లవారే సరికి కృష్ణవేణి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆమె ఆత్మహ